
క్లుప్తంగా

నేడు నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి వర్ధంతి


నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి (ఫైల్)

వెంకటగిరి రూరల్ : మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నేదురుమల్లి అభిమానులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

తప్పుడు వార్తలు రాయడం సరికాదు


అనీల్‌కుమార్ రెడ్డి

కలువాయి: నేను టీడీపీలో చేరినట్లు ఈనాడు దినపత్రికలో ప్రచురించడం పూర్తిగా అవాస్తవం, ఇలాంటి వార్తలు ప్రచురించడం సరికాదని కలువాయి జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ×వెంకటగిరి కోటపై తెదేపా పట్టు৷ అనే శీర్షికన ప్రచురించిన వార్తలో కలువాయి జెడ్పీటీసీ అనీల్‌కుమార్ టీడీపీలో చేరినట్లు ప్రచురించారని తెలిపారు. ఏ ఆధారాలతో ఇలాంటి తప్పుడు వార్త ప్రచురించారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి గెలుపు కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని, ఇలాంటి తప్పుడు ప్రచారాల ద్వారా ఆయన గెలుపును అడ్డుకోలేరని వెల్లడించారు.

జగనన్న సుపరిపాలనకు ఓటేద్దాం


సైదాపురంలో ప్రచారం చేస్తున్న నేతలు

సైదాపురం : జగనన్న సంక్షేమ సుపరిపాలన కోసం ఫ్యాను గుర్తుకు ఓటేద్దామని మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచ్ శారద, ఎంపీటీసీ పద్మ పిలుపునిచ్చారు. వారు బుధవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్‌తో కలిసి సైదాపురంలో ప్రచారం చేశారు. నేతలు ఆవుల సాంబయ్య, జక్కల శ్రీనివాసులు, సుధీర్, శివకుమార్, రమేష్, రామచంద్రారెడ్డి, రాఘవులు, మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మర్లపూడి గ్రామంలో బుధవారం వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడు వరద బండి ప్రభాకర్‌రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమారెడ్డిని, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పి మౌలిక, కిరణ్మయి, కాంతమ్మ, పోలమ్మ, రుచిత, రుషిత, రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగనన్న


కలవకొండలో ప్రచారం చేస్తున్న నాయకులు

చిల్లకూరు : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కమ్మవారిపాళెం, కలవకొండ గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే ఐదేళ్లలో చేపట్టనున్న పనుల గురించి తెలియజేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు నక్కా రాజేష్, పెల్లేటి సాయి, నక్కా మధు, సురేష్, తూపిలి రమేష్, మణి, డి.తరుణ్, సమరా, దానియేలు పాల్గొన్నారు. కలవకొండలో ఉడతా శ్రీనివాసులు యాదవ్, ముడి చెంగల్రాయులు, గడ్డం నాగరాజు, వెంకటరమణయ్య, పంతిగిరి మధు, కొండాపురం పరుశురామయ్య, క్రిష్ణయ్య, ఉడతా వెంకటేశ్వర్లు, నెల్లూరు శ్రీనివాసులు, యానాటి అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామన్నను గెలిపిద్దాం... అభివృద్ధి చేసుకుందాం


ప్రచారం చేస్తున్న దేవికాచౌదరి

బాలాయపల్లి(సైదాపురం) : వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలుపించుకుని మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దేవికాచౌదరి తెలిపారు. ఆమె బుధవారం బాలాయపల్లిలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిఎంఆర్, మల్లీశ్వరి, రాంబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు

- అధికార కోసం టీడీపీ మోసపూరిత హామీలు
- జగనన్న పథకాలకు ప్రజల బ్రహ్మారథం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


పుష్పాలతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్వాగతంమ పలుకుతున్న నేతలు

బాలాయపల్లి(సైదాపురం) : అధికారం కోసం చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలతో మేనిఫెస్టో విడుదల చేశారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం బాలాయపల్లి మండలంలోని అలిమిలి, మన్నూరు, గొట్టికాడు, పాకపూడి, పిగిలాం, జయంపు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయనపై ప్రజలు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను స్వయంగా చూశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా మేనిఫెస్టో విడుదల చేసి అందులో 98 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. నాడు–నేడు కింద పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చారని వివరించారు. విద్య, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలతో ప్రజల ఇంటి వద్దకే పరిపాలనను తీసుకువచ్చారని తెలిపారు. పేదల వైద్యం కోసం పెద్దపీట వేసి ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచారని తెలిపారు. డాక్టర్లను ఇంటి వద్దకే పంపించి వైద్య పరీక్షలు చేయిస్తున్నాడన్నారు. పేదలకు మంచి చేయాలన్న జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని కోరారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి, రాష్ట్ర కార్యదర్శి కె రామతులసి, జేసీఎస్ కన్వీనర్ బాబీ, గొట్టికాడు సర్పంచ్ వెందోటి సుప్రజ, హరికృష్ణారెడ్డి, వెంకటరమణారెడి, న్యాయవాది రామ్‌ప్రసాద్, గోపాల్‌యాదవ్, రామ్మూర్తియాదవ్, పిగిలాం ఉప సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లునాయుడు, గురువయ్యానాయుడు, పీఏసీఎస్ అధ్యక్షులు కాసరం రంగనాథం, కాసరం నీలకంతం, నరేంద్రయాదవ్, ప్రసాద్‌రెడ్డి, మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.


మన్నూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

నేడు రాపూరులో నేదురుమల్లి ప్రచారం

రాపూరు : వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం రాపూరు మండలంలో ప్రచారం చేయనున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి తెలిపారు. రాపూరులోని సిద్ధలయ్య సెంటర్ నుంచి భారత్ పెట్రోల్ బంక్ వరకు ప్రచారం చేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం


ప్రచారం చేస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

చిల్లకూరు : తన తండ్రి మేరిగ మురళీధర్ గూడూరు నియోజకవర్గ ప్రజలకు పదేళ్ల సుపరిచితుడని, ఆయన నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి వారి సమస్యలను పరిష్కరించారని డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. తన తండ్రికి ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన బుధవారం చిల్లకూరులో ప్రచారం చేశారు. ముందుగా గ్రామ నడి బొడ్డులోని గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబును గెలిపిస్తే జన్మభూమి కమిటీలు మళ్లీ ప్రజల రక్తాన్ని పీలుస్తాయని గుర్తు చేశారు. పథకాలు యధావిధిగా అందాలంటే మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఇందుకు గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు నందవరం సుబ్బారావు, మల్లి శ్రీనివాసులు, యనమల అనుదీప్, కమృద్దీన్, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

రామ్‌ను ఆదరించండి


మాట్లాడుతున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె బుధవారం వెంకటగిరి పట్టణంలోని 1, 2 వార్డుల్లో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో తన భర్త, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, తాను మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి తప్పా తర్వాత చేసిందేమీ లేదన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

సీఎం జగనన్నకు మద్దతుగా నిలవండి

వాకాడు: పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగనన్నకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి కోరారు. ఆయన బుధవారం పూడిరాయిదొరువు, నవాబుపేట, పున్నమాని తిప్ప, పంబలి, శ్రీనివాసపురం, వైట్ కుప్పం, లైట్ హౌస్, పులింజేరివారిపాళెం, పంత్రంగం, మాధవాపురం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు కొడవలూరు దామోదర్‌రెడ్డి, రౌతు రామకృష్ణ, దువ్వూరు అజిత్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, వీవీ రమణయ్య, మహీంద్ర, కోటమేష్, నల్లపరెడ్డి, చిన్నబ్బాయ్, శేఖర్, మునికృష్ణయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 200 మత్స్యకార కుటుంబాలు

టీడీపీకి చెందిన లైట్‌హౌస్‌లోని 50 కుటుంబాలు, వైట్‌కుప్పంలోని 100, చినతోటలో 30, పూడిరాయిదొరువులో 20 కుటుంబాలు ఉప సర్పంచి బూదనం వెంకటరత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు



రాపూరు: రామిరెడ్డిపల్లికి చెందిన టీడీపీ నాయకులు రామయ్య, మద్దేరవి, వెంకటేశ్వర్లు, పెంచలయ్య బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్న దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. బత్తిన వెంకటకృష్ణారెడ్డి, బత్తిన హరికృష్ణారెడ్డి, లక్ష్మీనరసారెడ్డి, సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

నాలుగో రోజు 111 పోస్టల్ బ్యాలెట్ల వినియోగం

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు 111 మంది బుధవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 2,407 మంది ఓటు వేసినట్లు తెలిపారు.

గూడూరు ప్రజల దాహార్తి తీర్చడమే ధ్యేయం


14వ వార్డులో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్, రేవంత్ చక్రవర్తి

- ఒక్క అవకాశం ఇవ్వండి మీ బిడ్డగా సేవ చేస్తా
- వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- 14వ వార్డులో తండ్రీకొడుకుల విస్తృత ప్రచారం

గూడూరు రూరల్ : గూడూరు ప్రజల దాహార్తి తీర్చడమే తన ధ్యేయమని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన బుధవారం తన తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తితో కలిసి గూడూరు పట్టణంలోని 14వ వార్డులో ప్రచారం చేశారు. వారికి కృష్ణ మందిరం వద్ద వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహిళలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వారు ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యేగా తనను, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. మేరిగ మురళీధర్ మాట్లాడుతూ చంద్రబాబు 14 ఏళ్లుగా అధికారంలో ఉండి ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. అందుకే ఆయన మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను నెరవేర్చారని గుర్తు చేశారు. డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేదలకు చేస్తున్న మేలును సహించలేక ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయించి పథకాలను ఆపించారని దుయ్యబట్టారు. గూడూరు అభివృద్ధికోసం పదేళ్లుగా కష్టపడుతున్న తనతండ్రి మేరిగ మురళీధర్‌ను ఎమ్మెల్యేగా, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, బత్తిని విజయకుమార్, రూరల్ అధ్యక్షుడు మల్లు విజయకుమార్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు, వాయుగండ్ల నాగరాజు, రాజేశ్వర్‌రెడ్డి, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్, మాజీ కౌన్సిలర్లు గిరిబాబు, తాళ్లూరు శ్రీనివాసులు, కృష్ణప్రసాద్‌రెడ్డి, షంషీర్, వార్డు ఇన్‌చార్జులు చిట్టేటి శివ, పోకూరు కృష్ణ, శ్రీధర్‌రెడ్డి, నిరూప్‌రెడ్డి, అన్నం మురళి, మండ్ల సురేష్ బాబు, అజీజ్‌ఖాన్, రాఘవరెడ్డి, సుభాన్, సుప్రియ, పడియాల శ్రీహరి, అల్తాఫ్, కాలేషా, బిక్కుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


18వ వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలరు తాళ్లూరు శ్రీనివాసులు

18వ వార్డులో...

గూడూరు పట్టణంలోని 18వ వార్డులో బుధవారం సాయంత్రం మాజీ కౌన్సిలర్లు తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని కోరారు. సోషల్ మీడియా కన్వీనర్ రుదీప్, శివ చైతన్య, విజయకుమార్‌రెడ్డి, సాయిరాం, హర్ష, అభిరామ్, గోపాలాచారి, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

కూటమికి ఓటు వేస్తే ముస్లింలకు చేటే



మాట్లాడుతున్న మగ్దూం మొహిద్దీన్

గూడూరు రూరల్ : కూటమి నాయకుల నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి ఓటు వేస్తే ముస్లిం మైనార్టీలకు చేటు తప్పదని వైఎస్సార్ సీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్ తెలిపారు. ఆయన బుధవారం గూడూరులోని వైఎస్సార్ సీపీ మైనార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైఎస్ కుటుంబంతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం సాధ్యమన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. ఇప్పుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ముస్లింలకు అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పించారని తెలిపారు. అందువల్లే 95 శాతం మంది సీఎం జగన్ మోహన్‌రెడ్డి వెంట ఉన్నారని తెలిపారు. దీంతో కూటమి నేతలు కొన్ని సంస్థల ద్వారా ప్రచారం చేయిస్తున్నారని దుయ్యబట్టారు. ఒక ఓటు మీ ఇష్టం వచ్చిన వారికి వేయండి, మరో ఓటు మేము సూచించే పార్టీకి వేయండని ముస్లింల ఓట్లు చీల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీలు అసత్య ప్రచారాలను నమ్మకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతి అయిన వైఎస్సార్ సీపీకి రెండు ఓట్లు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. తిరుపతి పార్లమెంట్ జిల్లా కార్యదర్శి షేక్ కాలేషా మాట్లాడుతూ ముస్లింలందరూ పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్సార్‌సీపీ వెంటే నడుస్తున్నారని తెలిపారు. దీన్ని చూసి ఓర్వలేక టీడీపీ పెయిడ్ ఆర్టిస్ట్ అయిన ఫారూఖ్ షుబ్లితో అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. వారిని అల్లా క్షమించరని, ముస్లింల మీద నల్లచట్టాలు తెచ్చినప్పుడు, ముస్లిం యువకుల మీద దేశ ద్రోహం కేసులు పెట్టినప్పుడు అండగా నిలబడింది సీఎం జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని గుర్తు చేశారు. నూర్ బాషా డివిజన్ అధ్యక్షుడు జలీల్, మైనార్టీ నాయకుడు యస్థాని మాట్లాడుతూ నూర్ బాషా సంఘం వైఎస్సార్ సీపీకి మద్దతు పలికిందని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని 16 మండలాల్లో తమ సంస్థ ద్వారా నాయకులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నిరుపేదలు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండే మేరిగ మురళీధర్‌ను గూడూరు ఎమ్మెల్యేగా, గురుమూర్తిని తిరుపతి ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

ఉద్దండుల పురిటి గడ్డ గూడూరు



- మైకా, సిలికా, కార్జ్‌ల కేంద్రం
- నిమ్మ సాగులో ప్రథమ స్థానం
- చెన్నై ,తిరుపతి నగరాలకు కూడలి

చిల్లకూరు: గూడూరు నియోజకవర్గం ఉద్దండుల పుట్టినిల్లు. రాష్ట్ర, రాజకీయాలతో పాటు దేశ రాజకీయాలను శాసించిన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పుట్టిన గడ్డ గూడూరు. గుడ్ ఊరు నుంచి పుట్టినదే గూడూరు. నియోజకవర్గంలో చిల్లకూరు నుంచి వాకాడు మండల వరకు సముద్రం తీరం 36 కిలోమీటర్లు ఉంది. మత్స్యకారులకు జీవనోపాధితోపాటు ఉప్పు నీరు అధికంగా ఉండడంతో ఆక్వా సాగుకు ప్రసిద్ధి. గూడూరులో నిమ్మ, వరి సాగు ఎక్కువ. నిమ్మకు దేశీయ మార్కెట్ బాగా ఉంటుంది.

వాణిజ్య రంగంలో..

ఇక్కడ ప్రధానం ఖనిజ సంపద అధికంగా లభిస్తుంది. మైకా, సిలికా, క్వార్ట్ ఈ ప్రాంతంలో విస్తారంగా దొరకుతుంది. ఇది జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యం బాగా ఊపందుకుంటుంది. దీంతో ఈ ప్రాంతం వాణిజ్య కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది.

నియోజకవర్గ స్వరూపం

2022 వరకు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు ప్రస్తుతం తిరుపతి జిల్లాలో చేరింది. గూడూరు నియోజకవర్గానికి తూర్పున బంగాళాఖాతం, ఉత్తరాన నెల్లూరు జిల్లా, దక్షిణాన సూళ్లూరుపేట, పడమర వెంకటగిరి నియోజకవర్గాలున్నాయి. ఒక మున్సిపాలిటీ, గూడూరు రూరల్, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలున్నాయి.

రాజకీయ పోరు

- 1951లో గూడూరు, సూళ్లూరుపేట కలిపి ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది.
- 1952లో జరిగిన ఎన్నికల్లో పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి, షణ్ముగం విజయం సాధించారు.
- 1955లో పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి, మేర్లపాక మునుస్వామి గెలుపొందారు.
- 1962లో స్వతంత్ర పార్టీ అభ్యర్థి మేర్లపాక మునుస్వామి విజయం సాధించారు.
- 1967లో ఇండిపెండెంట్‌గా వేమారెడ్డి రామచంద్రారెడ్డి గెలుపొందారు.
- 1972లో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (ఇండిపెండెంట్) ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.
- 1978లో పత్రా ప్రకాశరావు(కాంగ్రెస్)
- 1983లో, జోగి మస్తానయ్య(టీడీపీ)
- 1985లో బల్లి దుర్గాప్రసాద్‌రావు(టీడీపీ)
- 1989లో పత్రా ప్రకాశరావు(కాంగ్రెస్),
- 1994లో బల్లి దుర్గాప్రసాద్(టీడీపీ)
- 1999లో బల్లి దుర్గాప్రసాద్‌రావు(టీడీపీ)
- 2004లో పత్రా ప్రకాశరావు(కాంగ్రెస్),
- 2009లో బల్లి దుర్గాప్రసాద్‌రావు(టీడీపీ),
- 2014లో పాశం సునీల్‌కుమార్(వైఎస్సార్‌సీపీ)
- 2019లో వెలగపల్లి వరప్రసాద్‌రావు(వైఎస్సార్ సీపీ) ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.

గూడూరు నియోజకవర్గం : ఎస్సీ రిజర్వుడు

మండలాలు : గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు
భౌగోళిక విస్తీర్ణం : 12,58,972.06 హెక్టార్లు
కుటుంబాలు : 67,049
మొత్తం ఓటర్లు: 2,41,716
పురుషులు : 1,18,263
స్త్రీలు : 1,23,410
ఇతరులు : 43
జనాభా : 2,73,430 (2011 జనాభా లెక్కల ప్రకారం)
పురుషులు : 1,52,978
స్త్రీలు : 1,49,652
ఎస్సీ జనాభా : 91,038
పురుషులు : 46,386
స్త్రీలు : 44,654
ఎస్టీ జనాభా : 41,075
పురుషులు : 21,118
స్త్రీలు : 19,857

మున్సిపల్ కార్యాలయం –1
సచివాలయాలు: 103
ఆర్బీకేలు : 73 ..
ఆస్పత్రులు: ఒక ఏరియా ఆస్పత్రి, ఒక సీహెచ్‌సీ, పీహెచ్‌సీలు 16
అవార్డు: గూడూరు మున్సిపాలిటీకి 2021లో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం పేరు	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
పెన్షన్ కానుక	42,820	10.70
వైఎస్సార్ చేయూత	18,250	33.75
అమ్మ ఒడి	42,320	55.01
విద్యా దీవెన	13,293	15.95
వసతి దీవెన	09,531	19.06
వాహన మిత్ర	2,343	2.34
వైఎస్సార్ ఆసరా	35,560	50.32
రైతు భరోసా	20,137	12.30
సున్నా వడ్డీ	30,459	8.29
కాపు నేస్తం	6,650	6.30
వైఎస్సార్ బీమా	15,650	1.20
ఈబీసీ నేస్తం	3,200	1.12
రైతు భరోసా	17,542	23.68
ఇతర పథకాలు		
జగనన్న చేదోడు	525	1.15
మత్స్యకార భరోసా	394	43.45
ఆరోగ్యశ్రీ	1,108	95.74(లక్షలు)
కల్యాణమస్తు	50	25 (లక్షలు)
నాన్ డీబీటీ పథకాలు		
సంపూర్ణ పోషణ	24,045	2.92
విద్యా కానుక	40,520	3.26
ఇళ్ల స్థలాలు	4,200	6.20 కోట్లు

నియోజకవర్గ ప్రత్యేకతలివీ


- దసరా పండుగను రెండో మైసూరులా అత్యంత వైభవంగా నిర్వహించడం.
- తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ఆలయంలో ఉగాదికి ముందుగా జరిగే జాతర.
- వాకాడు సముద్ర తీరంలో లైట్ హౌస్, తూపిలి పాళెంలోని ఆహ్లాదకరమైన బీచ్.
- కోట మండల విద్యానగర్‌లో సైన్స్,అండ్ టెక్నాలజీ కళాశాలలతో చదువుల పుట్టినిల్లుగా పేరు.
- మల్లాంలో పురాతన ఆలయాలకు ప్రసిద్ధి.

వాకాడు, సిద్ధిగుంటపాళెంలో నేతల ప్రచారం


వాకాడులో ప్రచారం చేస్తున్న నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి

వాకాడు : వాకాడు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ, బజారు వీధి, బసమ్మకండ్రిగ, మల్లెపూల సెంటర్, అలాగే కల్లూరు పంచాయతీ పరిధిలోని సిద్దిగుంటపాళెం, సాయిబులపాళెంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, సర్పంచి వెంకటరత్నమ్మ, ఉపసర్పంచి పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, నెల్లూరు పెంచలరెడ్డి, యల్లంటి భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, యూత్ పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి


చిట్టమూరులో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, స్థానిక నాయకులు

చిట్టమూరు(చిల్లకూరు) : అన్ని వర్గాలకు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైస్ ఎంపీపీ బద్దిగ వెంకటరమణయ్య కోరారు. ఆయన బుధవారం చిట్టమూరులో ప్రచారం చేశారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. బద్దిగ శ్రీనివాసులు, పల్లాపు మధు, మీజూరు రమణయ్య, బందిలి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నాగరాజు, కోటూరు వంశీక్రిష్ణ, చల్లా సునీల్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డీవీ సత్రంలో వలంటీర్ల రాజీనామా

దొరవారిసత్రం : తల్లంపాడు గ్రామ సచివాలయం పరిధిలోని ముగ్గురు గ్రామ వలంటీర్లు బుధవారం రాజీనామా చేసిన పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలోని సిబ్బందికి అందజేశారు. 203 మంది గ్రామ వలంటీర్లకుగాను ఇప్పటి వరకు 155 మంది వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు స్థానిక సిబ్బంది తెలియజేశారు. గ్రామాల్లోని టీడీపీ, జనసేన నాయకులు పెట్టే ఇబ్బందులు వలనే రాజీనామాలు చేసినట్లు వలంటీర్లు తెలియజేశారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 1784 ఓట్లు పోలింగ్

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 1,784 ఓట్లు పోలవగా ఇంటివద్దనే ఓటు వేసే వారివి 34 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారి ఆర్ చంద్రముని తెలిపారు. నాలుగు రోజులు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీలు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నెల 5న 915 ఓట్లు, 6న 650 ఓట్లు, 7న 138 ఓట్లు, 8న 81 ఓట్లతో కలిపి 1784 ఓట్లు పోలయ్యాయి. ఇంటివద్దనే ఓట్లు వేయించే వారికి సంఖ్యను తీసుకుంటే 5న 7 ఓట్లు, 6న 24 ఓట్లు, 7న 3 ఓట్లుతో కలిపి 34 ఓట్లు పోలయ్యాయి. దీంతో సూళ్లూరుపేట నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను పూర్తి చేశారు.

నేడు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వర్ధంతి


నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి (ఫైల్)

వెంకటగిరి రూరల్ : మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నేదురుమల్లి అభిమానులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

తప్పుడు వార్తలు రాయడం సరికాదు


బి.అనీల్‌కుమార్ రెడ్డి

కలువాయి: నేను టీడీపీలో చేరినట్లు ఈనాడు దినపత్రికలో ప్రచురించడం పూర్తిగా అవాస్తవం, ఇలాంటి వార్తలు ప్రచురించడం సరికాదని కలువాయి జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'వెంకటగిరి కోటపై తెదేపా పట్టు' అనే శీర్షికన ప్రచురించిన వార్తలో కలువాయి జెడ్పీటీసీ అనీల్‌కుమార్ టీడీపీలో చేరినట్లు ప్రచురించారని తెలిపారు. ఏ ఆధారాలతో ఇలాంటి తప్పుడు వార్త ప్రచురించారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో నేదురుమల్లి గెలుపుకోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని, ఇలాంటి తప్పుడు ప్రచారాల ద్వారా ఆయన గెలుపును అడ్డుకోలేరని వెల్లడించారు.

ఫుట్‌బాల్ శిక్షణ ప్రారంభం

రేణిగుంట: మండలంలోని జీవాగ్రం ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం యువతీ, యువకులకు ఉచిత ఫుట్‌బాల్ శిక్షణ తరగతులను చర్చి పాస్టర్లు రెవరెండ్ విక్టర్ జయకుమార్, సన్నీ, సతీష్ ప్రారంభించారు. మండలంలోని గాజులమండ్యం పంచాయతీ జీవాగ్రం మైదానంలో ఈ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కేఆర్‌సీ విద్యా సంస్థల కరెస్పాండెంట్, హైకోర్టు న్యాయవాది పేరూరు మునిరెడ్డి, గాజులమండ్యం ఎస్ఐ సునీల్ పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం


రుణ పత్రాలు అందజేస్తున్న రామ్‌కుమార్

ఏర్పేడు: పంటల సాగులో ఆధునిక పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చని రాస్ కృషి విజ్ఞాన్ శాస్త్రవేత్త రామ్‌కుమార్ అన్నారు. మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో బుధవారం రైతు రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు వివరించారు. దీనివల్ల భూమి నిస్సారంగా మారుతుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువులతో భూసారాన్ని పెంచవచ్చని చెప్పారు. రాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 92 మంది రైతులకు రూ.53 లక్షల రుణ పత్రాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీ రెడ్డి అన్నాదురై, మునిపార్థసారథి పాల్గొన్నారు.

నాయుడుపేట : ప్రచారంలో మాట్లాడుతున్న కిలివేటి సుభాషిణి, కుమార్తె సౌజన్య



ఫ్యాను గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని నాయుడుపేట టౌన్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోట్లపూడి రాజేష్

మరోసారి ఫ్యాను ప్రభంజనమే

- ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం
- సంక్షేమ సారథికి పట్టం కడదాం
- సంజీవయ్య సతీమణి సుభాషిణి

నాయుడుపేటటౌన్: సంక్షేమ సారథికి పట్టం కడుతూ మరోసారి ఫ్యాను ప్రభంజనం సృష్టించాలని సంజీవయ్య సతీమణి కిలివేటి సుభాషిణి ఓటర్లకు పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని మునిరత్నం నగర్(మాలయకోట) తదితర ప్రాంతాల్లో బుధవారం సంజీవయ్య సతీమణి కిలివేటి సుభాషిణి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆమెతో పాటు ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, తంబిరెడ్డి మోహన్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కామిరెడ్డి రాజా రెడ్డి సారథ్యంలో డాక్టర్ కిలివేటి దివిజ, సౌజన్య, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవారెడ్డి విజయులు రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, ముత్యాలరెడ్డి,పగడాల శివ ప్రదీప్, కావేరిపాకం ఆశోక్, విన్నమాల గోపాలయ్య, తన్నమాల రమణయ్య, షేక్ షబ్బీర్, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయ రామయ్య, కోండురు రామకృష్ణం రాజు, హేమంత్, కరింభాయి చెంచయ్య, తంబిరెడ్డి మధు రెడ్డి, చదల వాడ కుమార్, గంధవల్లి సిద్దయ్య, పాపాడి చంద్రా రెడ్డి, దార రవి, నార్నే పాటి రవి శర్మ, మెస్ భాస్కర్ రెడ్డి, ఈదా రత్నశ్రీ, కన్మణి, రాయపు సరిత, కాలగంధ సునీల్, పాలేటి నాగార్జున, సాధు మోహన్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ రహతూల్లా, కింగ్సవే జిలానీ, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదించండి

పెళ్లకూరు: పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చింతపూడి, పసుపుకండ్రిగ, పుల్లూరు, ముమ్మారెడ్డిగుంట, కలవకూరు తదితర గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్లలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రానికి స్వర్ణయుగాన్ని తీసుకొచ్చిన జననేత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. 14 యేళ్ల చంద్రబాబు పాలనలో పేదలను పట్టించుకోకుండా జన్మభూమి కమిటీలకు ప్రజాధనాన్ని దోచి పెట్టారని విమర్శించారు. మళ్లీ అధికారం కోసం దోపిడీ ముఠా ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. టీడీపీ నాయకులు చెప్పే అబద్ధాలను నమ్మద్దని, బాగా ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న సుపరిపాలనలో ప్రతి పేదవాడికి మేలు జరిగిందని పేర్కొన్నారు. అమ్మ ఒడితో పిల్లల చదువులు, నాడు–నేడుతో పాఠశాలలు, వైద్యశాలలు అభివృద్ధి చెందాయని గుర్తుచేశారు. రైతు భరోసాతో అన్నదాతలకు పెట్టుబడి నిధి, రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, ఆరోగ్యశ్రీ కింద ప్రతి పేదవాడికి రూ.25లక్షలతో నాణ్యమైన వైద్యం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సుపరిపాలన అందించిన జగనన్నను మరోసారి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, నాయకులు జితేంద్ర, గోపాలయ్య, బాలు, చెంగయ్య, శ్రీనివాసులు రెడ్డి, బాలాజి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


నాయుడుపేట: ప్రజలకు ఫ్యాను గుర్తు చూపుతూ, ఓటడుగుతున్న కిలివేటి కుమార్తెలు

గుర్రంకొండలో ప్రచారం

ఓజిలి: మండలంలోని గుర్రంకొండలో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రతి పథకం కొనసాగుతుందన్నారు. ఈ ప్రచారంలో సర్పంచ్ ముప్పాళ్ల మాధవీలత, నాయకులు మోహన్‌రాజ, వామన్‌రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జోరుగా ప్రచారం

దొరవారిసత్రం: కల్లూరు, కల్లూరుకండ్రిగ, గొల్లపాళెం, పూలతోట, సింగనాలత్తూరు, చవటకండ్రిగ, అక్కరపాక తదితర గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కల్లూరు, కల్లూరుకండ్రి గ్రామాల్లో మాత్రం స్థానిక వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు పురుషోత్తం, నాయకులు ఇట్టగుట్ట పురుషోత్తం, సుధాకర్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.





నాయుడుపేట : ప్రచార ర్యాలీలో భారీగా పాల్గొన్న ప్రజలు, డీవీ సత్రం: కల్లూరులో కరపత్రాలను అందజేస్తున్న వైస్ ఎంపీపీ, ఓజిలి: గుర్రంకొండలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు, పెళ్లకూరు: కరపత్రాలు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

వైఎస్సార్‌సీపీకి మాదిగ మహాసేన మద్దతు


నాయుడుపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్‌కుమార్

నాయుడుపేటటౌన్: వైఎస్సార్‌సీపీకి మాదిగ మహాసేన మద్దతుగా నిలిచిందని రాష్ట్ర అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఆయన నాయుడుపేట పట్టణంలోని గోమతి సెంటర్ వద్ద ఉన్న ఓ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో జగనన్న అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారన్నారు. ముఖ్యంగా తమ వర్గానికి చెందిన మహిళకు రాష్ట్రం హోంశాఖ మంత్రి పదవి కట్టబెట్టారని గుర్తుచేశారు. టీడీపీ దాని కూటమి పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోకండని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగనన్నను మరోసారి సీఎంను చేసుకునేందుకు అందరూ శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదిగ మహాసేన తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు పుల్లూరు మహేష్, నందిపాక అంజనాద్రి, నాయకులు ముత్యాలయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, అశోక్, వినయ్, దామోదర్, బాలయ్య పలు జిల్లాలకు చెందిన మహాసేన నాయకులు పాల్గొన్నారు.

బెదిరిస్తే భయపడి పారిపోయే వాళ్లం కాదు


మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: బెదిరిస్తే. భయపడి పారిపోయే వాళ్లు వైఎస్సార్ సీపీలో లేరని, పార్టీ కోసం చావడానికైనా చంపడానికైనా సిద్ధమేనంటూ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. చిల్లకూరులోని పార్టీ కార్యాలయం వద్ద బుధవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం నోటి దురుసు తగ్గించుకుని, హుందాగా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. బెదిరించి, భయపెట్టడానికి ప్రయత్నిస్తే మరో రకంగా ఉంటుందని హెచ్చరించారు. మహిళల పట్ల గౌరవం లేని నెలవల ఎన్నికల బరిలో కుమార్తెను ఎలా నిలబెట్టారో అర్థం కావడం లేదన్నారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం చేసుకుంటున్న తమపై లేనిపోని నిందలు వేస్తే తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి జనార్దన్‌రెడ్డి హయాంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా రెండు పర్యాయాలు నెలవల గెలుపుకోసం కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ నాయకులు చాలా మంది ఎమ్మెల్యే సంజీవయ్యతో టచ్‌లో ఉన్నారని, ఎవరో ఒకరు ఇద్దరు టీడీపీలో చేరినంత మాత్రాన గెలిచిపోయినట్టు కాదన్నారు. జనం జగనన్న పక్షాన ఉన్నారని ఎన్నికల్లో సంజీవయ్య భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఆయన వెంట స్థానిక ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, నాయకులు వినోద్‌కుమార్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సురేష్‌రెడ్డి, చంద్రయ్యానాయుడు, మోహన్ తదితరులు ఉన్నారు.

గడప గడపను తాకిన సంక్షేమం

- నిరుపేదల జీవితాల్లో వెలుగులు
- అందుకే ప్రజలంతా సుభిక్షం
- జనహృదయ నేత సుపరిపాలన


ఒకే ఆవరణలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయ భవనాలు

సూళ్లూరుపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయి. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నవరత్నాల పథకాలే కాకుండా ఎన్నో పథకాలు రూపకల్పన చేసి పేదరికం నిర్మూలనకు శ్రీకారం చుట్టారని చెప్పొచ్చు. పేదరికం నిర్మూలన అనేది ఒక రోజులోనో, ఒక నెలలోనో, ఒక సంవత్సరంలోనో అయ్యేది కాదు. నిరుపేదల గడపలో సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే పేదరికం నిర్మూలన అనేది ప్రారంభమవుతుంది. ప్రస్తుతం నవరత్నాల్లాంటి తొమ్మిది పథకాలను క్రమం తప్పకుండా అమలు చేయడంతో సంక్షేమ పథకాలు ప్రతి గడపను తాకాయి. పేదరికంలో ఉన్న ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారు. ప్రభుత్వం పథకాలు అందించేందుకు ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసింది. దీంతో పథకాలు అందుకున్న ప్రజలంతా ఆ డబ్బును వృథా చేయకుండా బతుకు తెరువుకు ఉపయోగించుకుంటున్న వారు కూడా ఉన్నారు. ముఖ్యంగా వ్యవసాయంలో ఎదురవుతున్న ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.13 వేలు నగదును అందజేశారు. అధ్వానంగా తయారైన ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు పథకంలో స్కూళ్లను బాగుచేసి బడికి పంపిన పిల్లలకు ప్రతి ఏటా రూ.13 వేలు నగదు అందజేశారు. ఆసరా కింద పొదుపు మహిళలకు రుణమాఫీ, ఉన్నత చదువులు చదువుకునే పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలందరికీ ఇళ్ల పథకంలో గ్రామాలను తయారు చేశారు. జలయజ్ఞం పథకంలో పాలచ్చూరు సప్లయిచానల్, చెంబేడు రిజర్వాయర్, నెర్రికాలువ ఆధునీకరణలాంటి పనులు చేశారు. మద్యం విషయానికొస్తే షాపుల సంఖ్య తగ్గిస్తూ బెల్టుషాపులు పూర్తిగా లేకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో నవరత్నాల పథకాల వివరాలు

- రైతు భరోసా కింద 34,381 మంది లబ్ధిదారులకు ఇచ్చిన మొత్తం రూ.149,52,35,250
- అమ్మ ఒడి కింద 39,276 మంది లబ్ధిదారులకు అందజేసిన నగదు రూ.113,98,65,659
- వైఎస్సార్ ఫిషన్ కానుక కింద 45,863 మందికి పంపిణీ చేసిన మొత్తం రూ.557,97,79,883
- వైఎస్సార్ ఆసరా కింద 44,718 మందికి ఇచ్చిన నగదు రూ.150,79,62,897
- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 9,747 మందికి అందించిన మొత్తం రూ.44,89,25,007
- ఫీజు రీయింబర్స్ మెంట్ కింద 17,537 మందికి జమ అయిన నగదు రూ.60,09,32,923
- పేదలందరికీ ఇళ్ల కింద 4,873 మందికి పంపిణీ చేసిన రూ.44,68,95,840

“

ఆరోగ్యశ్రీతో గట్టెక్కా



ఇరవై ఏళ్లుగా కాళ్లకు పుండ్లు పడి జబ్బున పడివుండేవాడిని. నేను పేదరికంలో పుట్టా. రెక్కాడితేకానీ డొక్కాడని పరిస్థితి మాది. భార్య, ఇద్దరు పిల్లలను పోషించాలి. కూలి పనులకు వెళ్లి, వచ్చే డబ్బుతో వైద్యం చేయించుకోలేకపోయాను. ట్రాక్టర్ డ్రైవర్‌గా కూడా పనిచేశా. అయినా భార్య, బిడ్డల పోషణకు సరిపోయేదికాదు. తిరుపతి స్విమ్స్‌లో వైద్యం కోసం వెళ్లాను. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందించారు. కాళ్లకు సర్జరీ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్యశ్రీ కార్డుపై సర్జరీ సర్జరీ చేయడంతో ఆరోగ్యం కుదుట పడింది.

– కోటపూరి శ్రీనివాసులు, కూచివాడ, నాయుడుపేట మండలం

అమ్మ ఒడితో ఆసరా లభించింది




నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాను. నాకు అమ్మ ఒడి పథకం కింద మొదటి సంవత్సరం రూ.15 వేలు, మిగిలిన మూడేళ్లు రూ.13 వేలు చొప్పున నగదు జమ అయింది. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. పాఠశాలలో తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, బల్లలు ఏర్పాటు చేసి పేదపిల్లలకు జగనన్న అండగా నిలిచాడు. ఏ ప్రభుత్వంలోనూ తమకు ఇలాంటి లబ్ధి చేకూరలేదు. మాకు అండగా నిలిచి, పిల్లలను చదివించుకునే స్థాయిని కల్పించారు. కాబట్టి మేమంతా మరోసారి ఈ ప్రభుత్వానికే అండగా నిలుస్తాం.

– మట్టిగుంట ఉషా, మానమాల, ఓజిలి మండలం

“

వ్యవసాయానికి పెట్టుబడిగా రైతు భరోసా



వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగిన తరుణంలో రైతుల సాగుకు అండగా నిలిచిన ఈ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఆర్థిక సాయం అందించింది. ఇది చిన్న సన్నకారు రైతులకు ఎంతో ఆసరాగా నిలిచింది. నాకు ప్రతి ఏటా వచ్చే రైతు భరోసాతోపాటు గతంలో మాదిరి ఏ చిన్న సమస్య వచ్చినా మండల కేంద్రానికి పరిగెత్తే పని లేకుండా గ్రామ స్థాయిలోనే ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం ద్వారా వ్యవసాయ పరమైన సలహాలు, ఎరువులు, విత్తనాలు పొందగలుగుతున్నాను. ఈ ఐదేళ్లలో సుమారు రూ.60 వేలకు పైగా రైతు భరోసా కింద అందుకున్నారు.

– చిల్లకూరు దేవేంద్రరెడ్డి, మాంబట్టు, తడ మండలం

పెరిగిన కుటుంబ ఆదాయం



నేను మహాలక్ష్మి గ్రూపులో ఉన్నాను. మాకు ఇద్దరు కుమార్తెలు. నా భర్త ఆటో నడిపితేనే కుటుంబ జీవనం సాగుతుంది. రెండేళ్ల కిందట వైఎస్సార్ ఆసరా కింద రూ.12,500 సాయం అందగా బ్యాంకు వారు రుణం కింద మరో రూ.10వేలు ఇచ్చారు. ఈ మొత్తంతో పిండి మర కొనుగోలు చేసుకుని ఇంటి వద్దనే పెట్టాను. రోజు రూ.300–400 వరకు వస్తోంది. దీంతో మా కుటుంబం కొంత ఆర్థికంగా నిలదొక్కుకుంది. మా పిల్లలు ఇద్దరు ప్రస్తుతం బయట ప్రాంతాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఎంతో సంతోషంగా జీవనం సాగిపోతుంది.

– మాదరపాక రమణి, వీఎస్ఆర్ నగర్, దొరవారిసత్రం

గ్రామాల్లో బెల్టుషాపుల్లేవు



గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం షాపులు ఉండేవి. ఈ ప్రభుత్వం వచ్చాక మద్యపానం నిషేధంలో భాగంగా గ్రామాల్లో మద్యం లేకుండా చేయగలిగారు. పట్టణాల్లో కూడా గతంతో పోలిస్తే ప్రస్తుతం మద్యం షాపుల సంఖ్య బాగా తగ్గిపోయాయి. ముఖ్యంగా గ్రామాల్లో ఈ అయిదేళ్ల కాలంలో ఒక్క బెల్టు షాపు లేకపోవడంతో ఒక్క కేసు కూడా లేకుండా ప్రశాంతంగా ఉన్నాయి. ఒక్కసారిగా మద్యపాన నిషేధం చేస్తే పక్క రాష్ట్రాలనుంచి మద్యం తెచ్చి అమ్మే అవకాశం వుండడంతో దశల వారీగా తగ్గించే ప్రయత్నాలు చేస్తుండడం శుభ పరిణామం.

– మందా దేవేంద్రరెడ్డి, సుగ్గుపల్లి, సూళ్లూరుపేట మండలం